# "వీడ్కోలు"

—జ్యోత్స్న

పూలచీరలో నుదుటిమీద బొట్టుతో జడవిగ్గు పెట్టుకొని భారత స్త్రీని మరపించేలా ఉన్న ఆ అమెరికన్ యువతిని చూస్తూ నిలబడ్డాను.

నీవుపోతున్నానంటే చాలవిచారంగావుంది అంది ఆ యువతి నా భుజములపై చేతులువేస్తూ తొందరగా తిరిగివచ్చేస్తానుకదా విచారం ఎందుకు? అన్నాను ఆమెను సముదాయించటానికి పంపస్తావు భారత దేశం గురించి నీవు కంటున్న కలలు నాకు తెలవవాఅందినా భుజాలమీద నుండి తన చేతులను తీసివేస్తూ.

అవునుకన్నాను ఎన్నో బంగారు కలలు కాని నాకు తోడునీడవై సొంతసోదరికంటె ఎక్కువలాలించి నా ఉద్దేశ్యాల కనుగుణంగా నిలుచున్న ఈ చిన్నారి చెల్లెల్ని విడిచి నేనుమాత్రం వుండగలనా అన్నాను ఆమెనైపు చూస్తూ.

ఆ ఇప్పుడన్నీ మాటలుచెప్తావు. నీవుకథలలో అంధ్రప్రదేశ్ గురించి వర్ణించడం నేను చూడలేదా అక్కడకుపోగానే ఆ ప్రకృతి సౌందర్యంలో మునిగి ఈ లోకాన్నే మరిచి పోతావుఅంది బుంగమూతి పెడ్తూ అవును నాకు భారతదేశం అంటే ఇష్టం, అందులోఆంధ్రప్రదేశ్ అంటే ఇంకాఇష్టం అందుకే నేను తెలుగు నేర్చుకొని గేయ, వ్యాసములు, కథలు తెలుగు పత్రికలకు పంపించు చుండెడివాడిని పొలం గట్టు మీద నడుస్తుంటే ప్రక్కన వారు ప్రవంతి వినవీనులకు విందుకావిస్తుంటు గాలి వలన పైరు అటుఇటునృత్యం చేస్తున్నట్లు ఊగుతుంటె, పగటిచుక్కల వలె పల్లెపడుచులు మాయని తమ చిరునవ్వుతో పని చేసుకొంటుంటే ఆ వర్ణించతరం గాని సౌందర్యంను ఏదో కొద్దిగా వర్ణించుచుండెడివాడను.

ఏమిటి అప్పుడే పగటి కలలు మొదలెట్టావు అన్న ఆమె మాటలకు ఈ లోకంలోకి వచ్చాను.

భారతదేశం నుంచి నీకేమి కావాలో చెప్పు అన్నాను.

నాకు ఏమి అక్కర్లేదు. నీవు తొందరగా క్షేమంగా తిరిగివస్తే అంతేచాలు అంది.

ఇంత ప్రేమగల ఈమెను విడిచి పోతున్నాకదా! ఒక్కక్షణం కళ్ళలో నీరు గిర్రున తిరిగింది అయినా తమాయించుకొన్నాను. సోదరీ సోదరులవలె మెలిగె భారతీయులను చూడటానికి పోతున్నానవె సంతోషంలో దీన్ని ఎక్కువ పట్టించుకోలేదు.

అదిగో మళ్ళాఆలోచన్లోపడ్డావు ఇంత ఆలోచనగలవానివి ముక్కు మొగం ఎరగని ఆ దేశంలో ఎట్లా మసలు కొంటావో ఏమోఅని అంటున్న ఆమెకళ్ళలోనీళ్ళుతిరిగాయి నాకు కనిపించకుండ ఆమె చేసిన ప్రయత్నం విఫలమైంది.

ఎరోప్లేన్ బయల్దేరబోతున్నట్లు ఎనౌన్సు వినబడ్తుంది.

ఆమెను దుటిమీద ముద్దుపెట్టుకొని అక్కడకు పోగానే ఉత్తరం వ్రాస్తాను దిగులుపెట్టుకోకు అని బయల్దేరాను.

ప్లేన్లో కూర్చున్నా నన్న మాటేగానీ నా మనస్సంతా భారతదేశంపై తిరుగుతుంది. అబ్బ ఎన్నిరోజు లయింది భారత దేశాన్ని చూచి నా మనస్సు గతంలోకి అడుగుపెట్టింది. అది అప్పట్లో అమెరికా సహాయంతో నడుస్తున్న అనాధాశ్రమం అప్పుడు నాకు 6 సం॥ వయస్సు ఉండవచ్చు. ఆ ఆశ్రమం యజమానికి నేనంటే ప్రత్యేక అభిమానం ఒకసారి అమెరికామనిషి ఒకతను మా ఆశ్రమం దర్శించటానికి వచ్చాడు. నేను ఆయనమెడలో పూలమాల వేసాను అప్పుడు ఆయన నన్ను ఎత్తుకొని ముద్దు పెట్టుకొన్నాడు. తర్వాత అతను మా యజమాని ఇద్దరూ ఇంగ్లీషులో ఏమో మాట్లాడుకొన్నారు. మా యజమాని విచారముఖంతోటి నన్ను ఆయనకు అప్పగించాడు. నన్ను ఎవరో ఆ అనాధ ఆశ్రమం దగ్గరపెట్టిపోతే ఆ ఆశ్రమం యజమాని నన్ను పెంచుతున్నాడట. పర్యటనకు వచ్చిన ఆ అమెరికా! మనిషికు ఎవరు పిల్లలు లేరందున నన్ను చూసి ముచ్చటపడి నేను పెంచుకొంటాను పెంపకాని

[తరువాయి 22వ పుటలో]

[7వ పుట నుండి]

ఇస్తారా అనిఅడిగాడట. మా యజమాని నన్ను ఆయనకుఅప్పగించాడట. ఇదంతా నాకు తర్వాత తెలిసింది.

నేనిట్లాఆలోచిస్తుండగనే విమానం తన గమ్యస్థానం చేరింది. నేను దిగి రైల్వేస్టేషను చేరుకొన్నాను. టికెట్టు తీసుకొని కూలీ కొఱకు చూసాను. ఒకమనిషివచ్చిసామాను తీసుకొని, రమ్మంటూ రా సార్ అన్నాడు. తీసుకొనిరా అన్నట్లు తలఊపాను. అతడు సామానుఎత్తుకున్నాడు. ఇంతలోఒకమనిషి అక్కడకు గాలిదుమారం లావచ్చాడు. బద్మాష్ నీకెన్నిసార్లు చెప్పాను సామాను ఎత్తుకోవద్దని, లైసెన్సు సంపాదించలేనివానివి ఇంకో పని చూసుకోరాదు ఇంకొకసారి ఇట్లా చేసినావంటే కాళ్ళువిరగొట్టుతాను అని అతని నెత్తి మీద సామాను తన నెత్తిమీదకు మార్చుకొని అతన్ని ఒక తోపు తోసి పదండిసార్ అని ముందుకు కదిలాడు లైసెన్స్కూలి. క్రిందపడ్డవాని దిక్కుచూసాను. ఆకలితోవున్న కుక్కపసుందు అన్నం విస్తరివేస్తే అదితినబోయేటప్పుడు దానికంటె బలిష్టమైన మరొక కుక్క దాన్నికసిరి ఆ అన్నంతింటుండె నిస్సహాయమైన ఆ బక్కచిక్కిని కుక్కచూసేచూపులాఉంది అతనిచూపు అతనిమీద ఒక రూపాయి కాగితంపడేసి కూలీని అనుసరించాను. హైద్రాబాదువరకు రైల్లో ప్రయాణించి అక్కడ్నుంచి బస్సులో కూర్చున్నాను. మనుషుల ప్రవర్తన ప్రకృతిని చూడవచ్చుననే ఉద్దేశంతో.

తల్లిదండ్రుల గుండెలమీదనుంచి కుంపటిదించి తన గుండె బరువుతో అత్తవారింటికి పోతున్న క్రొత్త పెళ్ళికూతురులా బస్సు జనంను ఎక్కించుకొని బయల్దేరింది. నెమ్మదినెమ్మదిగా బస్సువేగాన్ని పుంజుకొంది రాత్రికాబట్టి రోడ్లమీద అంత ట్రాఫిక్ లేదు. బస్సంతా ఒకసారి కలయచూసాను. ఒకరిద్దరు తప్ప కండక్టరుతోసహా అందరూ నిద్రాదేవి ఒడిలో ఒరుగుతున్నారు. ఒక దృశ్యందగ్గర నా కళ్ళు ఆగిపోయినాయి. కిటికీకి ఆనుకొని ఒకతను చిన్నగా గురకతీస్తూ నిద్రపోతున్నాడు. అతనిప్రక్కనతను మంచి దుస్తులు, కళ్ళజోడు ధరించి కూర్చునిఉన్నాడు. అతడు మంచిగానే కూర్చున్నాడు కాని అతని చేయి మాత్రం గురుకతీస్తున్న మనిషి జేబులోకిపోతుంది. ఇది ఎవరైన చూస్తున్నారేమో అని చూట్టూ చూసాను. కళ్ళజోడు అతని ప్రక్క మనిషితోసహా అందరూ నిద్రాదేవి ఒడిలోఒరిగియున్నారు. ఇంతలో ఆచేయి ఆ జేబులోని నల్లనిపర్సును తన జేబులోకి మార్చుకొంది గురకతీస్తున్న మనిషినిలేపి ఈ సంగతి చెప్దామనుకొన్నాను. అతడు చూచుకోపోతాడా? అంతే చూసుకోకపోతే అతను దిగేటప్పుడు చెప్దామనుకొన్నాను.

కేకలకు బస్సుకుదుపుకు మెలకువవచ్చి చూసాను. కళ్ళజోడతను అతనిప్రక్కనవున్న మనిషికాలరును ఒకచేత్తో పట్టుకొని రెండోచేత్తో నల్లనిపర్సు పట్టుకొని ఉన్నాడు. దొంగవెదవ అందరునిద్రపోతున్నామని ఈయన పర్సుకొట్టేస్తావా డబ్బెక్కడి పెట్టావోచెప్పు అంటున్నాడు. గురక తీసినమనిషి కళ్ళజోడువైపు కృతజ్ఞగా చూస్తున్నాడు. నయం నా పర్సు కొట్టేయలేదు. తనబరువైనపర్సును బయటకు తీసి ఒకసారి చూసుకొని మళ్ళీ జేబులో పెట్టుకొని డబ్బెక్కడపెట్టావో తొందరగా చెప్పు తన చేతులోని అతని కాలరును బిగిస్తూఅన్నాడు. కళ్ళజోడువ్యక్తి అతడు నోటమాటరాక జడ్జిముందు నిలబడ్డ నిర్దోషిలా చూస్తున్నాడు. ఇంకేంచేస్తాడు ఇందాకవచ్చిన స్టేషన్లో వాళ్ళవాళ్ళకు ఇచ్చివుంటాడు అంది వెనకనుంచి ఒక ఖద్దరుశాలి పైసలుఇచ్చినవాడు పర్సు ఎక్కడైన దగ్గర పెట్టుకొంటాడా సానుభూతి చూపించింది ముందు కూర్చున్న మరొకశాల్తీ. కొంచెం తగిలిస్తే వాడేచెప్తాడు అన్నాడు తన కండరాలను చూసుకొంటూ ఒక వస్తాదు వెయ్యండిఅంటే వెయ్యండి అన్నారు దబదబ దెబ్బలు మీద పడ్డాయి. బస్సులోంచి లాగి పారేయండి వెధవను తన కళ్ళజోడును సవరిస్తూఅన్నాడు కండ్లజోడువ్యక్తి ఒక్కొక్కడు ఒక్కొక్క తన్ను తంతూ అతడ్ని బస్సులోంచి లాగి పారేసారు. ఇదంతా నాకు అయోమయంగాఉంది. అయితే ఆ కళ్ళజోడు వ్యక్తి పర్సులో పైసలు తీసుకొని ఖాళీపర్సును ప్రక్కనున్న తని జేబులో పెట్టాడన్నమాట. ఈ గ్రుడ్డివారంతా అతనే దొంగ అనుకొని అతన్ని తరమేసారు. నేను అప్పుడేచెప్తే మంచిగఉండును, నా తమాషా ఒక అమానుష చర్యగా మారుతుందనుకోలేదు. ఇప్పుడు చెప్పినా లాభంలేదు నా మాట

[తరువాయి 25 పుటలో]

[22 పుట నుండి]

నమ్మేనాథుడేఉండడు. కండక్టరు రైట్ రైట్ అన్నాడు. నేను కిటికీలోనుంచి క్రిందపడ్డ అతని దిక్కు చూసాను ఒక ఇంట్లోంచి అన్నం గిన్నెను ఎత్తుకువచ్చిన కుక్క అన్నం అంతా తినేసి ఆవీధిలో నిద్రపోతున్న కుక్క వెనకపెట్టెల పారిపోతే, అన్నం గిన్నె యజమాని ఆ కుక్కే గిన్నెను ఎత్తుకొనివచ్చిందని వెనకముందు ఆలోచించకుండ తనచేతిలోని కొట్టెతో ఆ కుక్కను కొట్టి వీధి అవతలవరకు తరిమేస్తే అప్పుడు అది తనను కొట్టిపోతున్న వానిని నీరసంగా చూస్తున్నట్లు ఉన్నది అతనిచూపు.

దీనిలో తనకేమి సంభంధము లేనట్లు బస్సు గమ్యస్థానం చేరింది. పట్టణాలలో అన్యాయం, మోసం ఉన్న, పల్లెటూర్లలో అటువంటివి ఉండవనే ఉద్దేశ్యంతో పైరు పంటలుగల చిన్న ఊరు చేరాను. ప్రయాణ బడలికవలన మరుసటిరోజు సాయంత్రమువరకు విశ్రాంతి తీసుకొన్నాను. సాయంత్రం కాగానే స్నానం వగైరా కార్యక్రమములు ముగించి కెమెరా భుజాన తగిలించుకొని పంట పొలాలవైపు దారితీసాను. సూర్యుడు వాడి కిరణాలను ప్రసరిస్తూ అలసనంది పడమటి దిశకేగుచున్నాడు. అతని వేడికి తాళజాలక వాడి నిదురబోయిన కుసుమ జాలము వికసిస్తూ సంతోషముతో భావజీవుల రాగాలకు రాగాలాపన చేస్తున్నాయి. అరుణ కాంతులను విరజిమ్ముతూ ప్రకృతి శోభలతో భానుడ స్తగిరి చేరబోతున్నాడు. భాను కిరణాలకు తపించిన సమూహానికి తన నిజకాంతుల శాంతి చేయుటకు రజనీకాంతుడు చిరుకాంతులను చిమ్మవేగిరపడుచున్నాడు. కమలాప్తుని గమనానికి చింతిస్తూ కమలాలు ముకుళిస్తున్నాయి కలువరాజును గాంచి కలువలు వికసిస్తున్నాయి దూరంగా ఏవో కేకలు వినబడ్తున్నాయి నేను అటు దిక్కుగా నడిచాను.

ఎంకిగా నీళ్ళు విడవరా అతని యజమాని కాబోలు కేక వేసాడు

ఒరేయ్ ఎంకి నీళ్ళు విడిస్తే ముందు మా పొలానికి రావాలి ఇట్లా రాకపోతే మర్యాదక్కదు. వాళ్ళ ప్రత్యర్థి బెదిరించాడు.

ఏం చేస్తాడో చూసాను మేమేం గాజులు తొడుక్కోనిలేము ముందు మా పొలానికే నీళ్ళు రావాలి విప్పరా అన్నాడు ఎంకి యజమాని.

ఎంకి నీళ్ళు విడిచాడు. అంత కట్టెలు పైకి లేచాయి

గ్రద్ద నోట్లోంచి జారిన మాంసపు ఎముకను నేను ముందుఅంటే నేను ముందు అని రెండు వీధి కుక్కలు పొట్లాడుకొంటే ఎట్లా వుంటదో ఆ విధంగా వున్న ఆకొట్లాటను చూడగానే అంతవరకు ఆనందముతో వున్న నా మనస్సు విచారంతో మునిగిపోయింది. ప్రకృతి నిలయాలు ఈ పల్లెలు కాని ఇందు నివసించుచున్నది మనుష్యులు కాదు కత్తుతో కూడిన మృగాలు చెల్లాయి!

నేను రేపే బయల్దేరి వస్తున్నాను నేను చూడవలసినవన్నీ చూసాను నేను ఇక్కడ ఏవి లేవనుకొన్నానో అవే ఈ మనుష్యులలో నిండిఉన్నాయి. నేను ఎంత సంతోషంగా నీకీడొక్కులతో ఇక్కడ ఒక సంవత్సరమైన ఉందామని వచ్చానో, అంతకంటె ఎక్కువ విచారంతో ఇక్కడనుండి వీడ్కోలు తీసుకొని ఒక నెలకూడ కాకుండ తిరిగివస్తున్నాను.

ఇట్లు
నీ అన్నయ్య

సీరియల్ నవల

# "ఆరాధన"

ప్రఖ్యాత నవలా రచయిత్రి

శ్రీమతి పాలకోడేటి వరలక్ష్మిగారి

అమూల్య రచన

చుక్కానిలో

త్వరలో

మొదలుపెడుతున్నామని

తెలియచేయటానికి

సంతసించుచున్నాము

— సంపాదకుడు


ధాతుపుష్టి

కల్గించి, శీఘ్రస్కలనం, మూత్రంలోను, నిద్రలోను వీర్యంపోవుటఆపి మంచి ఆనందం కలిగించుటకు మకరధ్వజం కలిసినమాత్రలు — పాలతో సేవించే రాజౌషధము పథ్యంలేదు

10 రోజులకు రూ. 12లు పైకం పంపాలి.

డాక్టర్ రత్న & సన్స్

(ESTD 1904)

మలకపేట బిల్డింగ్సు,

అజంపూరా మార్కెట్ వద్ద,

హైదరాబాద్-36 ఆంధ్రప్రదేశ్.